# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 3 సంచిక : 29 సోమవారం 4 నవంబర్ 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


# సీఎం ట్రాప్‌లో బీఆర్ఎస్?

## అర్థం కానీ రేవంత్ వ్యూహం

ఇష్టాగోష్టి మాటలు. మీడియా ప్రతినిధులతో మాట్లాడితే ఆటోమేటిక్‌గా మీడియాలో వస్తాయి. ఓకేటీఆర్‌తోనే కేసీఆర్‌ను బయటకు రాకుండా చేస్తా. తర్వాత కేటీఆర్, హరీష్ పోటీలో కేటీఆర్ కనిపించకుండా పోతాడు. హరీష్ ను ఎలా డీల్ చేయాలో మాకు తెలుసు "... ఈ కామెంట్స్ అన్నీ సీఎం రేవంత్ రెడ్డివి. రేవంత్ రెడ్డి ఇలాంటి చిట్ చాట్‌లలో చాలా సార్లు సీరియస్ కామెంట్స్ చేశారు. అన్నీ రాజకీయపరమైనవే. వాటిపై బీఆర్ఎస్ నేతలు ఆవేశపడుతూం టారు. వివాదం అయినప్పుడు అసల రేవంత్ ఎక్కడ ఆ మాటలు అన్నారని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తే బీఆర్ఎస్ వద్ద సమాధానం ఉండదు.

3





## ప్రభుత్వాల తలరాత మార్చేది వారే..

- మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు
- ప్రభుత్వ ఉద్యోగులు ఆశించినట్లే ప్రజా పాలనలో వారి సమస్యలు క్షేత్ర స్థాయిలో ఉద్యోగులకు తెలుస్తున్నాయి
- ప్రభుత్వాలు ఉంటాయి, పోతాయి కానీ ఉద్యోగులు 30 ఏళ్ల వరకు విధుల్లో ఉంటారు
- రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ప్రభుత్వ ఉద్యోగులే కీలక పాత్ర

ఖమ్మం

ప్రభుత్వాల తలరాత మార్చే శక్తి ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలకు మాత్రమే ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఖమ్మంలో ఇవాళ(ఆదివారం) సకల ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో వన సమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు ఆశించినట్లే ప్రజా పాలనలో వారి సమస్యలు క్షేత్ర స్థాయిలో ఉద్యోగులకు తెలుస్తున్నాయని - మిగతా3లో



## భారత్ అద్భుతమైన పురోగతిని సాధించింది

- టీబీ వ్యాధిపై ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రకటన
- టీబీ రహిత భారతదేశాన్ని ఆవిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తూనే ఉంటాం
- అంకితభావం, వినూత్న పద్ధతుల్లో కృషి ఫలితంగానే సాధ్యమైందని వ్యాఖ్య
- ఉమ్మడి స్ఫూర్తితో టీబీపై పోరాటాన్ని కొనసాగిస్తామని వెల్లడి

2

# అతి త్వరలో కొత్త విద్యుత్ పాలసీ

- త్వరలోనే న్యూ ఎనర్జీ పాలసీని తీసుకొస్తాం
- విద్యుత్తుకు ఇబ్బంది రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నాం
- యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌ను పూర్తి చేసి 4వేల మెగావాట్ల విద్యుత్తును గ్రిడ్డుకు అనుసంధానం చేస్తాం
- రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్తు డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని 2028-29 నాటికి 22,288 మెగావాట్లు అవకాశం ఉంటుంది
- 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం
- ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ఒక్క కిలోమీటర్ కూడా పనులు చేయలేదు
- 20 నెలల్లో మా ప్రభుత్వంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేస్తాం.
- మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్‌లతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి శంకుస్థాపన
- భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు



యాదాద్రి


కొత్త విద్యుత్ పాలసీని రాష్ట్రంలో అతి త్వరలో తీసుకువస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం) పవర్ ప్లాంట్ రివ్యూ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిబంధనలను అనుసరించి గ్రీన్ ఎనర్జీని అందించేందుకు సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, పవన విద్యుత్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ భవన నిర్మాణానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు. హుజూర్‌నగర్ నియోజకవర్గం గడ్డిపల్లిలో - మిగతా3లో



## కబ్జా చేసిన వారిని వదిలిపెట్టం..

- మంత్రి పొంగులేటి మాస్ వార్నింగ్
- దశాబ్దాల కాలంగా సమస్యల్లో ఉన్న మామునూర్ ఎయిర్ పోర్ట్‌కు అవాంతరాలు తొలగిపోయాయి
- కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇస్తే ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి వస్తుంది
- భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

3



## అధికారమిస్తే చొరబాట్లకు చెల్లు చీటీ, యూసీసీ అమలు

- బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకుంటే చొరబాటుదార్లను తరమివేస్తాం
- బంగ్లాదేశీయుల వలసలతో రాష్ట్రంలో ఆదివాసీల జనాభా గణనీయంగా తగ్గిపోయింది
- జార్ఖండ్ నుంచి చొరబాటుదారులను వెనక్కి పంపించేస్తాం"
- గిరిజన సంక్షేమానికి కట్టుదిట్టమైన చట్టాలు చేస్తాం
- ఎన్నికల ర్యాలీలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా

2

## రైతులను రోడ్డున పడేసిన రేవంత్ సర్కార్

- రూ.1.50లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ చేస్తారట..
- రైతులకు మాత్రం సున్నం పెడతాడట.. రేవంత్ సర్కారుపై హరీశ్‌రావు ఫైర్
- రైతు బంధు, వడ్లకు బోనస్ ఎందుకు ఇవ్వడం లేదు
- కల్లాల వద్ద వడ్ల కొనుగోళ్ల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు



హైదరాబాద్

లక్షా50వేలకోట్లు పెట్టి మూసీ సుందరీకరణ చేస్తారట.. కానీ, రైతులకు మాత్రం సున్నం పెడతాడట అంటూ రేవంత్ సర్కారుపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం బద్దిపడగ గ్రామంలో మాజీ మంత్రి హరీశ్‌రావు పర్యటించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రైతులను ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. నెల రోజులుగా వడ్లు తెచ్చినా కొనేటోళ్లు లేరని.. పట్టించుకునే నాథుడు లేడు అని రైతులు తమ గోడును వెల్లబోసుకున్నారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ ప్రభుత్వంలో వడ్లుకొనే దిక్కులేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 30శాతం వడ్లు - మిగతా3లో

## రైతుల పట్ల నిర్లక్ష్యంగా మహాయుతి సర్కార్

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ ఫైర్
- 'మహాయుతి' ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాగ్దానాలను నిలబెట్టుకోవడంలో విఫలమైంది
- ద్రోహంతో కొలువు దీరిన మహాయుతి ప్రభుత్వ వైఫల్యాలను మహారాష్ట్ర ప్రజలు క్షమించరు
- గత వేసవికల్లా ఐదేండ్లు పూర్తయినా ఫడ్నవీస్ తన హామీ నిలుపుకోలేకపోయారు
- ప్రజల తాగునీటి సమస్యకు పరిష్కారం చూపలేకపోయారు



# అమెరికా ఎన్నికలు.. కీ రోల్‌లో నేటివ్ ఇండియన్స్

**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్ష ఎన్నికలకు మరో 3 రోజులే గడువు ఉంది. నంవబర్‌లోకి ఎంటర్ అయ్యాం. దీంతో అగ్రరాజ్యం ఓటర్లు ఎన్నికల మూడ్‌లోకి వెళ్లారు. ఎవరికి ఓటేయాలో డిసైడ్ అవుతున్నారు. తమ అధినేత ఎవరు కావాలో నిర్ణయం తీసుకుంటున్నారు. అమెరికా ఓటర్లు తమ అధినేతను నిర్ణయం తీసుకునే పనిలో నిమగ్నం అయ్యారు. నవంబర్ 5న నిర్వహించే పోలింగ్‌లో తమ తీర్పును వెల్లడించేందుకు సిద్ధమవుతున్నారు. ఇక ప్రపంచ దేశాలు కూడా అగ్రరాజ్యాధినేత ఎవవుతారు.. తమకు ఎవరు అయితే లాభం.. ఎవరు అయితే నష్టం అని లెక్కలు వేసుకుంటున్నాయి. యావత్ ప్రపంచ మంతా ఇప్పుడు అమెరికా వైపే చూస్తోంది. ఇందుకు కారణం లేకపోలేదు. ప్రపంచంలో ఉన్న మెజారిటీ దేశాలు అమెరికాపై ఆధారపడినవే. అందుకే అమెరికాకు జలుబు చేస్తే.. ప్రపంచానికి జ్వరం వస్తుందని చాలా మంది చెబుతుంటారు. ఈ ప్రభావం నుంచి బయటపడాలని ప్రయత్నాలు చేస్తున్నా.. బయటపడలేకపోతున్నాయి. అందుకే అధ్యక్ష ఎన్నిల ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి. ఇక భారతీయులు ఈసారి అమెరికా ఎన్నికల్లో ఎక్కువగా ఇన్‌వాల్వ్ అవుతున్నారు. ఎందుకంటే.. భారతీయుల భవితవ్యం నూతన అధినేతపైనే ఆధారపడి ఉంటుంది. ఎన్నికల్లో భారతీయులు ఓట్లు కీలకం కానున్నాయి. అందుకే తమ భవితవ్యాన్ని నిర్ణయించుకునేందుకు కసరత్తు చేస్తున్నారు. భారత వ్యతిరేకి ఎగిరిస్తే భారతీయుల అమెరికా కల చెదురుతుంది. అనుకూలమైన నేత గెలిస్తే అవకాశాలు పెరుగుతాయి. ఎన్నికల రేసులో ఉన్న రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న పూర్వాపర వ్యూహం భారతీయ రాజకీయాలను తలపిస్తున్నాయి.రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ఈసారి ఎన్నికల్లో ఎక్కువగా భారత ప్రధాని నరేంద్ర మోదీని ఫాలో అవుతున్నారు. ఇటీవల ట్రంప్ పూర్తి గార్బేజ్ కలెక్టర్ వేసేవారి యూనిఫాంలో ప్రచారం చేశారు. కమలా హారిస్‌కు ఓటు వేస్తే చెత్త తప్ప ఏమీ ఉండదని ఇలా ప్రచారం చేశారు. దీనిని చూస్తే.. చాలా మందికి మోదీ గుర్తుకువచ్చారు. భారత్‌లో మోదీ కాంగ్రెస్‌ను ఇలాగే కార్నర్ చేశారు. మొదట చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. చాయ్ అమ్ముకునేవారితో మాట్లాడారు. తర్వాత పారిశుద్య కార్మికుల పాదాలు కడిగారు. సత్కారాలుచేశారు. ఇలా అనేక స్ట్రాటజీలు




మోదీకి కలిసి వచ్చాయి. ఇప్పుడు ట్రంప్ కూడా అదే ఫాలో అవుతున్నారు.ఇక అమెరికా ఎన్నికల్లోనూ ట్రంప్ ఓటుకు నోటును పరిచయం చేస్తున్నారు. ఓటుకు నోటు అనేది దశాబ్దకాలంగా భారత్‌లో బాగా పెరిగింది. ఓటర్లు నేరుగా ఓటేస్తే ఎంత ఇస్తావని అడుగుతున్నారు. తమకు డబ్బులు ఇవ్వలేదని ఆందోళనలు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా తెలంగాణలో ఈ సంస్కృతి బాగా పెరిగింది. ఎన్నిక ఏదైనా డబ్బులే నడిపిస్తున్నాయి. ఇప్పుడు అమెరికాలో కూడా ఓటుకు నోటు సంస్కృతి వచ్చింది. ట్రంప్‌కు మద్దతు ఇస్తున్న ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తున్నారు. నేరుగా డబ్బులు ఇవ్వకుండా ఓటు వేసేలా మోటివేట్ చేసేందుకు ఓ పిటిషన్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రోజుకు ఒకరు చొప్పున మిలియన్ డాలర్ల ఆఫర్ చేశారు. ఇస్తున్నారు కూడా. ఇది రాజ్యాంగ విరుద్ధమని అమెరికా ప్రభుత్వం విచారణ చేపట్టింది. మస్క్ ఓటుకు నోటు మాత్రమే కాదు.. ట్విట్టర్‌ను ఉపయోగించి ప్రజలను ప్రభావితం చేస్తున్నారు. ఇండియా తరహాలో ఓటరు జాబితాలో తేడాలు.. బ్యాలెట్ బాక్సులు అంటూ ఆరోపణలు చేస్తున్నారు.అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో భారతీయ మూలాలున్న ఓటర్లు తక్కువేం కాదు. మొత్తం ఓటర్లలో 6 శాతం భారతీయ అమెరికన్ ఓటర్లు ఉన్నారు. అందుకే ప్రచారంలో అభ్యర్థులు భారతీయులను విస్మరించలేని పరిస్థితి. ప్రధానంగా స్వింగ్ స్టేట్స్‌లో భారతీయుల ప్రభావం ఎక్కువ. ఇక్కడ గెలిచిన నేతలే అమెరికా అధ్యక్షులు అవుతారన్న సెంటిమెంట్ ఉంది. దీంతో భారతీయులకు

అభ్యర్థులు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇక పోటీలో ఉన్న కమలా హారిస్ భారతీయ మూలాలు ఉన్న నేత. ట్రంప్ భారత్‌తో బలమైన బంధం కోరుకుంటున్న నేత. ఈ నేపథ్యంలో భారతీయులు ఎటు మొగ్గు చూపుతారన్నది కీలకంగా మారనుంది. భారతీయ మూలాలు ఉన్న నేత అధ్యక్షురాలు కావాలని చాలా మంది భారతీయులు కోరుకుంటున్నారు. ఇక కొందరు ట్రంప్‌వైపు మొగ్గు చూపుతున్నారు. గతంలో అమెరికా హౌస్ ఆఫ్ రిప్రజంటేటివ్స్‌కు ఎన్నికైన తొలి భారత సంతతి మహిళగా ప్రమీలా జయపాల్ కేరళ నుంచి వెళ్లారు. 2016లో హౌస్ ఆఫ్ రిప్రజంటేటివ్స్‌కు ఎన్నికయ్యారు. అమెరికా సెనెటర్‌గా ఎన్నికైన తొలి భారత సంతతి అమెరికన్‌గా కమలా హారిస్ రికార్డుకు ఎక్కారు. అధ్యక్ష ఎన్నికల్లో గెలిస్తే.. ఆమె భారత సంతతి తొలి అధ్యక్షురాలు, అమెరికాకు తొలి మహిళా అధ్యక్షురాలిగా చరిత్రకెక్కుతారు. ఇక అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఎవరు గెలిస్తే భారతీయులకు ఏంటి అన్న లెక్కలు వేస్తున్నారు. ట్రంప్ మొదటిసారి అధ్యక్ష పదవికి పోటీ చేసినప్పుడు అమెరికా భావజాలం విస్తృతం చేశారు. ఆయనది బీజేపీ తరహా రాజకీయం. మెజారిటీ ప్రజలను మైనారిటీలపైకి రెచ్చగొట్టి విజయం సాధించారు. ఇప్పుడు కూడా అదే తరహా ప్రచారం చేస్తున్నారు. అమెరికా ఫస్ట్.. అదర్స్ నెక్స్ట్ అన్నట్లు ప్రచారం చేస్తున్నారు. ఇక కమలా ప్రచారం హుందాగా ఉంది. భారతీయ వాసనలు ఉండడంతో సగటు అమెరికన్ కోరుకునే హుందాతనం ఆమెలో కనిపిస్తోంది. అగ్రరాజ్య గౌరవం నిలబెట్టాలన్న తీరు ఆమెలో కనిపిస్తోంది.ఇదిలా ఉంటే.. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓట్లు ఎక్కువ వచ్చినా ఓడిపోయే అవకాశం ఉంటుంది. జార్జిబుష్ జూనియర్ మొదటిసారి అధ్యక్షుడిగా ఎన్నికైనప్పుడు ఆయన కంటె డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థికి ఎక్కువ ఓట్లు వచ్చాయి. కానీ జార్జిబుష్ జూనియర్ గెలిచారు. ఎందుకంటే.. అమెరికా ఎన్నికల ప్రక్రియ భిన్నంగా ఉంటుంది. 50 రాష్ట్రాల్లో ఆధిక్యత సాధించడమే కీలకం. ఎక్కువ రాష్ట్రాల్లో మెజారిటీ సాధించడం కీలకం. మొదటి నుంచిర రిపబ్లికన్లు, డెమొక్రాట్ల మధ్య రాష్ట్రాల వారీగా పోరు సాగుతోంది. కొన్ని రాష్ట్రాలు డెమొక్రాట్లకు, కొన్ని రాష్ట్రాలు రిపబ్లికన్లకు మద్దతు ఇస్తున్నాయి. స్వింగ్ స్టేట్స్ మాత్రం ఎటూ తేల్చడం లేదు. అందుకే ప్రతీ ఎన్నికల్లో ఏడు రాష్ట్రాలు కీలకం అవుతున్నారు

# మహారాష్ట్రలో గులాబీ గుడ్ బై

**ముంబై :** రాజకీయాల్లో ఎవరైనా, ఎన్నైనా కలలు కనొచ్చు. కానీ అవన్నీ నిజమవుతాయా? అంటే కానే కాదన్నది కేసీఆర్ చేసిన ఓ విఫల ప్రయోగం చూస్తే అర్థమవుతుంది. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించింది. 2014లో తెలంగాణ వచ్చింది. రెండుసార్లు టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు కూడా చేసింది. అయితే రెండోసారి గెలవగానే కేసీఆర్ చాలా ఊహించుకున్నారు. దేశ రాజకీయాలను మార్చేస్తానుకున్నారు. ఎన్డీఏ, ఇండియా కూటములు కాదు.. ఫెడరల్ ఫ్రంట్ రావాలన్నారు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అన్నారు. మహారాష్ట్ర, ఏపీలో పోటీకి సై అన్నారు. మధ్యప్రదేశ్, ఒడిశాలోనూ పార్టీ విస్తరించాలనుకున్నారు. నేతల్ని చేర్చుకున్నారు. ఒక్కటేమిటి ఎన్నెన్నో ఊహించుకున్నారు. ఎంతో అనుకున్నారు. ఇవన్నీ జరగాలంటే పార్టీ పేరు మార్చాలనుకున్నారు. 2022 అక్టోబర్ 5న తెలంగాణ రాష్ట్రసమితిగా ఉన్న పార్టీ పేరును భారత రాష్ట్ర సమితి గా మార్చేశారు.భారత రాష్ట్ర సమితిగా పేరు మార్చు కేసీఆర్ కు అస్సలు అచ్చి రాలేదు. ఎందుకంటే తెలంగాణతో పేగు బంధం తెంపేసుకున్నారని తెలంగాణ ప్రజలు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓడించారు. ఇక పార్లమెంట్ ఎన్నికల్లో అయితే గుండు సున్నా సీట్లు కట్టబెట్టారు. లెక్కలన్నీ మారిపోయాయి. రాజకీయ చాణక్యం అంటే కేసీఆర్ దే అన్న ప్రచారం గులాబీ దళంలో ఉండేది. కానీ పరిస్థితులు అన్నీ ఒకేలా ఉండవు కదా.. కథ మొత్తం మారిపోయి సొంత రాష్ట్రంలోనే పార్టీ అడ్రస్ గల్లంతు అయ్యే పరిస్థితి వచ్చింది.




గెలిచిన 39 మంది ఎమ్మెల్యేల్లో 10 మంది ఇప్పటికే కాంగ్రెస్ లో చేరిపోయారు. సో ఇప్పుడు కేసీఆర్ టాపిక్ ఎందుకంటే ? తాను ఎంతగానో ఊహించుకున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ఘట్టం కూడా ముగిసింది. అక్కడ షెడ్యూల్ వెలువడ్డా అసలు ఉలుకూ పలుకూ లేకుండా పోయింది. ఎందుకంటే మహారాష్ట్రపై గతంలో చాలా ఆశలు పెట్టుకున్నారు. కానీ అసలైన టైంలో చేతులెత్తేశారు. బ్యాడ్ టైంలో ప్రయోగాలు ఎందుకని సైలెంట్ గా ఉన్నారా లేక, మరేదైనా జరిగిందా అన్నది ఇంట్రెస్టింగ్ గా మారింది. మరఠ్వాడ, విదర్భ ప్రాంతాలు తెలంగాణతో సరిహద్దుగా ఉన్నాయి. సో ఎలాగైనా తమ ఎఫెక్ట్ చూపొచ్చు అనుకున్నారు. సరిహద్దుల్లోని మహారాష్ట్ర గ్రామాలను టార్గెట్ చేశారు. సభలు సమావేశాలు నిర్వహించారు. సరిహద్దు సెగ్మెంట్ల ఎమ్మెల్యేలను నాడు ఇంఛార్జ్ లుగా కూడా పెట్టారు. తెలంగాణలో అమలైన రైతుబంధు, రైతుబీమాతో అక్కడి రైతులు ఆకర్షితులైనట్లు,

తమ ఊళ్లను తెలంగాణలో కలపాలని డిమాండ్లు కూడా చేసినట్లు అప్పట్లో ప్రచారాలు చేసుకున్నారు. అయితే మహారాష్ట్రలో ఎంట్రీ కోసం గతంలో చాలా పెద్ద కథే నడిచింది. మరఠ్వాడ, విదర్భ ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించారు గులాబీ బాస్. మహారాష్ట్రలో బీఆర్ఎస్ ను ఆదరిస్తే.. తెలంగాణలో అమలవుతున్న పథకాలను మహారాష్ట్ర రైతులకూ వర్తింపజేస్తామన్నారు. జాతీయ స్థాయిలో సత్తాచాటాలని మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, బీహార్ లో కేసీఆర్ పర్యటించి అక్కడ కూడా పార్టీ శాఖలను ఏర్పాటు చేశారు. అయితే అన్నిటికంటే ఆయన మహారాష్ట్రపైనే ఎక్కువ ఫోకస్ పెట్టారు. నాగపూర్, సోలాపూర్, నాందేడ్ ప్రాంతాలలో పార్టీ కార్యాలయాలు కూడా ప్రారంభించారు. కొన్ని ప్రాంతాల్లో ఎన్సీపీ, కాంగ్రెస్, శివసేన నుంచి నాయకులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కేసీఆర్ తెలంగాణలో అధికారంలో ఉన్నప్పుడు వందలాది కార్ల కాన్వాయ్ తో సోలాపూర్ జిల్లాలోని పండరీపూర్ విఠలేశ్వర్ మందిరాన్ని దర్శించుకున్నారు. అలాగే ఉస్మానా బాద్ జిల్లాలోని తుల్జా భవానీ టెంపుల్ దర్శించుకున్నారు. తీర్థయాత్రలు చేశారు. బహిరంగ సభలు నిర్వహించుకున్నారు. మహారాష్ట్ర రైతుల పరిస్థితి ఇలా ఎందుకుందని ప్రశ్నించారు. తాము వస్తే కథ మారుస్తామన్నారు. కానీ అసలు టైం వచ్చే సరికి అడ్రస్ లేకుండా పోయారు. ఒకదశలో మహారాష్ట్ర నేతలు ఫోన్లు చేసినా లిఫ్ట్ చేయలేదు. దీంతో వారంతా తమదారి తాము చూసుకున్నారు.

## భారత్ అద్భుతమైన పురోగతిని సాధించింది

టీబీ (క్షయ) నివారణ విషయంలో అద్భుతమైన పురోగతి సాధించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. టీబీ రహిత భారతదేశాన్ని ఆవిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తూనే ఉంటామని ఆయన వెల్లడించారు. అంకితభావం, వినూత్న రీతిలో ప్రయత్నాల ఫలితంగానే దేశంలో టీబీ తగ్గుదలకు కారణమని అన్నారు. ఇకపై కూడా 'సమ్మిళిత స్ఫూర్తి'తో టీబీ రహిత భారత్ కోసం పోరాడతామని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మోదీ స్పందించారు. టీబీ నివారణలో భారత్ సాధించిన అద్భుతమైన పురోగతిని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిందంటూ కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఎక్స్ వేదికగా పెట్టిన పోస్టుపై ప్రధాని మోదీ ఈ మేరకు స్పందించారు. కాగా దేశంలో 2015 నుంచి 2023 మధ్య కాలంలో టీబీ వ్యాప్తి రేటు 17.7 శాతం మేర తగ్గిందని జేపీ నడ్డా పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా టీబీ తగ్గుదల రేటు 8.3 శాతం ఉండగా భారత్‌లో రెట్టింపు ఫలితం ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో తమ ప్రభుత్వం 'ని-క్షయ్ పోషణ్ యోజన' వంటి కీలకమైన కార్యక్రమాలను చేపడుతోందని, తద్వారా జాతీయ టీబీ నిర్మూలన కార్యక్రమాన్ని విస్తరించిందని నడ్డా ప్రస్తావించారు.

## ఏం చేసైనా అధికారంలోకి రావడమే మోదీ లక్ష్యం

**వయనాడు:** మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వంపై వయనాడ్ లోక్‌సభ ఉపఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంక గాంధీ వాద్రా విమర్శలు గుప్పించారు. ప్రజాక్షేమం కోసం కాకుండా వాణిజ్యవేత్తల ప్రయోజనాల కోసమే బీజేపీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రజలను విడగొట్టడం, విద్వేష వ్యాప్తి, ప్రజాస్వామిక సంస్థలను నిరుగార్చడం ద్వారా అధికారంలో కొనసాగడమే మోదీ సర్కార్ లక్ష్యమని వయనాడ్‌లో ఆదివారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రియాంక అన్నారు. "మోదీ వాణిజ్య మిత్రుల కోసమే ఆయన ప్రభుత్వం పనిచేస్తుంది. ప్రజలకు మంచి భవిష్యత్తు ఇచ్చే ఆలోచన లేదు. కొత్త ఉద్యోగాలు ఇవ్వడం, మెరుగైన విద్య, ఆరోగ్య సౌకర్యాలు, ప్రోగ్రామ్‌ల పట్టింపు అసలే లేదు. ఏం చేసైనా అధికారంలో ఉండాలన్నదే వారి లక్ష్యం. మిమ్మల్ని విడగొడుతుంది, విద్వేష వ్యాప్తి చేస్తుంది. ప్రజాస్వామిక వ్యవస్థలను అణగదొక్కి మీ హక్కులను ఊడలాక్కుంటుంది" అని ప్రజలను ప్రియాంక అప్రమత్తం చేశారు. రాహుల్ గాంధీకి మద్దతుగా నిలిచిన వయనాడ్ ప్రజలకు ప్రియాంక కృతజ్ఞతలు తెలిపారు. రాహుల్ గాంధీని విమర్శించడమే పనిగా బీజేపీ పెట్టుకోవడంతో ఆయన ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని అన్నారు. ఆయన ప్రతిష్టను దిగజార్చేందుకు పెద్ద ఎత్తున ప్రచారం జరిగిందని, అయితే సత్యం కోసం



పోరాడుతున్న రాహుల్‌కు ఇక్కడి ప్రజలు అండగా నిలిచారని, ఆయన పోరాటానికి దన్నుగా ఉన్నారని ప్రశంసించారు. గత ఎన్నికల్లో వయనాడ్ లోక్‌సభ నుంచి గెలిచిన రాహుల్ గాంధీ ఆ సీటుకు రాజనామా చేయడంతో ఉపఎన్నిక అనివార్యమైంది. దీంతో ఆ సీటు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంక గాంధీ తొలిసారిగా ఎన్నికల బరిలోకి దిగారు. ప్రియాంకపై నవ్య హరిదాస్‌ను బీజేపీ ఎన్నికల బరిలోకి దింపింది. నవంబర్ 13న వయనాడ్ ఉపఎన్నికకు పోలింగ్ జరుగనుంది.

## యూపీ సీఎం యోగికి బెదిరింపు కాల్.. పురోగతి సాధించిన ముంబై పోలీసులు.. మహిళా టెక్కీ అరెస్ట్


ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ ను చంపేస్తామని బెదిరించిన కేసులో ముంబై పోలీసులు పురోగతి సాధించారు. ముంబై నగరానికి సమీపంలోని థానే నగరంలో నివసిస్తున్న ఫాతిమా ఖాన్ (24)ను అరెస్ట్ చేశారు. పది రోజుల్లో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయకుంటే 'బాబా సిద్దిఖీ' మాదిరిగా



చంపేస్తామని బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. పోలీసులు ఫాతిమా ఖాన్ ను అరెస్ట్ చేసిన విచారించిన తర్వాత తన ఫోన్ నంబర్ నుంచే బెదిరింపు ఫోన్ కాల్ వచ్చిందని ఆమె అంగీకరించింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో బీఎస్సీ డిగ్రీ పూర్తి చేసిన ఫాతిమా ఖాన్ మానసిక ఆరోగ్య సమస్యలతో సతమతం అవుతుందని పోలీసు వర్గాలు తెలిపాయి. ఆమె థానేలో తన కుటుంబంతో కలిసి జీవిస్తుందని, ఆమె తండ్రి టింబర్ బిజినెస్ చేస్తారని పోలీసు వర్గాల కథనం. శనివారం సాయంత్రం ముంబై ట్రాఫిక్ పోలీస్ కంట్రోల్ రూంకు యోగి ఆదిత్యనాథ్‌కు బెదిరింపు కాల్ వచ్చింది. గుర్తు తెలియని ఫోన్ నంబర్ నుంచి ఈ బెదిరింపు కాల్ వచ్చింది. ఇటీవల కొన్ని వారాలుగా ముంబై పోలీసులకు వివిధ వ్యక్తులను చంపేస్తామని బెదిరింపు కాల్స్ వెల్లువెత్తుతున్నాయి. వీటిలో అత్యధిక సల్మాన్ ఖాన్‌ను లక్ష్యంగా చేసుకుని వచ్చిన బెదిరింపు కాల్స్ ఎక్కువగా ఉన్నాయి. ఇటీవల బాబా సిద్దిఖీ అనే ఎన్సీపీ నేతను గ్యాంగ్ స్టర్ లారెన్స్ బిష్ణోయ్ ముఠా కాల్చి చంపింది.

## అధికారమిస్తే చొరబాట్లకు చెల్లు చీటీ, యూసీసీ అమలు

రాంచీ: జార్ఖండ్ నిరంతరం చొరబాట్ల ముప్పును ఎదుర్కొంటోందని, బంగ్లాదేశ్ నుంచి చొరబాటుదారులు రాష్ట్రంలోకి ప్రవేశించడం వల్ల రాష్ట్రంలోని ఆదివాసీలకు పెనుముప్పు పొంచి ఉందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకుంటే



చొరబాటుదార్లను తరిమివేస్తామని భరోసా ఇచ్చారు. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఘట్‌శిలాలో ఆదివారం జరిగిన ఎన్నికల ర్యాలీలో అమిత్‌షా మాట్లాడుతూ, బంగ్లాదేశీయుల వలసలతో రాష్ట్రంలో ఆదివాసీల జనాభా గణనీయంగా తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ తగిన చర్యలు తీసుకోవడంలో హేమంత్ సోరెన్ ప్రభుత్వం చేతులెత్తేసిందని అన్నారు. "బంగ్లా చొరబాట్లతో జార్ఖండ్‌లో ఆదివాసీల సంఖ్య తగ్గిపోయింది. చొరబాట్లను హేమంత్ సర్కార్ ఆపగలదా? ఆపలేమంటూ ఆయన ప్రభుత్వం హైకోర్టుకు చెప్పింది. దీనిని వ్యతిరేకించిన చంపయి సోరెన్ ఆ పార్టీని (జేఎంఎం) విడనాడారు. అదే మీరు బీజేపీని ఎన్నుకుంటే జార్ఖండ్ నుంచి చొరబాటుదారులను వెనక్కి పంపించేస్తాం" అని అమిత్‌షా చెప్పారు.

**భూములను అన్యాక్రాంతం కానీయం**

గిరిజన సంక్షేమానికి కట్టుబడ్డామైన చట్టాలు చేస్తామని అమిత్‌షా సభాముఖంగా హామీ ఇచ్చారు. గిరిజనుల భూములను చొరబాటుదారుల పేర్లతో రిజిస్టర్ కావడానికి అనుమతించే ప్రసక్తే లేదన్నారు. ఆ దిశగా చట్టం తెస్తామని చెప్పారు. చొరబాటుదారులు మన ఆడకూతుళ్లను పెళ్లాడి అందుకు ప్రతిగా వారి భూములను సొంతం చేసుకుంటున్నారని చెప్పారు. తాము తెచ్చే చట్టం వల్ల చొరబాటుదారులు అలాంటి వెసులుబాటు ఏదీ ఉండదన్నారు. అప్పటికే సొంతం చేసుకున్న భూములను కూడా తిరిగిచ్చేయాల్సి ఉంటుందని చెప్పారు.

**ఉమ్మడి పౌరస్మృతి తెస్తాం కానీ..**

జార్ఖండ్‌లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) అమలు చేస్తామని కూడా అమిత్‌షా హామీ ఇచ్చారు. యూసీసీతో గిరిజన సంస్కృతికి తెరపడుతుందంటూ వాళ్లు (జేఎంఎం-కాంగ్రెస్) తప్పుడు ప్రచారం సాగిస్తున్నారని అన్నారు. యూసీసీని జార్ఖండ్‌లో తాము అమలు చేస్తామని, అయితే ఆపరిధిలోకి గిరిజనులకు తీసుకురామని అమిత్‌షా భరోసా ఇచ్చారు. గిరిజనులు, వారి చట్టాలను మోదీ ప్రభుత్వం గౌరవిస్తుందని వాగ్దానం చేశారు.

## రైతుల పట్ల నిర్లక్ష్యంగా మహాయుతి సర్కార్

మహారాష్ట్రలోని అధికార కూటమి 'మహాయుతి' ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాగ్దానాలను నిలబెట్టుకోవడంలో విఫలమైందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరాం రమేష్ పేర్కొన్నారు. ద్రోహంతో కొలువు దీరిన మహాయుతి ప్రభుత్వ వైఫల్యాలను మహారాష్ట్ర ప్రజలు క్షమించరని వ్యాఖ్యానించారు. బీజేపీ, శివసేన (ఏక్ నాథ్ షిండే), ఎన్సీపీ



(అజిత్ పవార్) సారథ్యంలోని మహాయుతి సర్కార్ హయాంలో రైతులు అత్యంత నిర్లక్ష్యానికి గురయ్యారని ఆరోపించారు. 2019లో అప్పటి సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ రూ.20 వేల కోట్ల నుంచి రూ.25 వేల కోట్ల ప్యాకేజీతో ప్రతి పల్లెకు పైపులైన్ ద్వారా తాగునీరు సరఫరా చేస్తామని హామీ ఇచ్చారని జైరాం రమేశ్ గుర్తు చేశారు. గత ఏడేళ్లుగా జలేంద్ర పూర్తయినా ఫడ్నవీస్ తన హామీ నిలుపుకోలేకపోయారని, ప్రజల తాగునీటి సమస్యకు పరిష్కారం చూపలేకపోయారని చెప్పారు. మరఠ్వాడాలో ప్రతి గ్రామానికి తాగునీటి పంపిణీకి వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ఇప్పటికీ అమలు చేయలేదని జైరాం రమేశ్ ఆరోపించారు. 600 పై చిలుకు గ్రామాలు, 178 చిన్న గ్రామాలు నీటి కొరత ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జల యుక్త్ శివర్ అని హామీలు ఇచ్చిన మహాయుతి సర్కార్ దాన్ని జల్ ముక్త్ శివర్ గా మార్చేశారన్నారు.

## సినీ నటుడు, కేంద్ర మంత్రి సురేశ్ గోపీపై కేసు.. రూల్స్ బ్రేక్ చేశారని ఆరోపణలు

కేంద్ర సహాయ మంత్రి, ప్రముఖ సినీ నటుడు సురేశ్ గోపీపై కేసు నమోదైంది. ట్రాఫిక్ ఉల్లంఘిస్తూ నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడంతో పాటు అంబులెన్స్‌ని దుర్వినియోగం చేశారన్న అభియోగాలపై కేరళ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ 20న త్రిస్సూర్‌పురంలోని స్వరాజ్ మైదానానికి



ఆయన అంబులెన్స్‌లో చేరుకున్నారు. వన్ వే రోడ్డులో ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే, పూరవసర పరిస్థితుల్లో రోగులను తరలించేందుకు వినియోగించే అంబులెన్స్‌లో ప్రయాణించడం వివాదాస్పదంగా మారింది. అయితే, ఆ సమయంలో ఆయన అనారోగ్య సమస్యలతోనే అంబులెన్స్‌లో వచ్చినట్లుగా వివరణ ఇచ్చారు. కాలు నొప్పి ఉందని.. దాంతో జనాల్లో నడవలేనంటె రాజకీయ ప్రయోజనాల లేని కొందరు యువజనులు తనకు అంబులెన్స్‌లో సమకూర్చారని చెప్పారు. కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన నేత ఫిర్యాదు మేరకు సురేశ్ గోపీపై కేసు నమోదైంది. బీఎన్ఎస్ 279, 34 సెక్షన్లు, మోటారు వాహనాల చట్టం కింద 179, 184, 188, 192 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. సురేశ్ గోపీ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. మలయాళ చిత్ర పరిశ్రమలో స్టార్ హీరో. ఆయన రాజకీయ రంగ ప్రవేశం చేసి బీజేపీ తరఫున పోటీ చేసి లోక్‌సభకు ఎన్నికైన నేత తొలినేత ఆయనే. ప్రస్తుతం ఆయన మోదీ ప్రభుత్వంలో పెట్రోలియం శాఖ సహాయమంత్రిగా పని చేస్తున్నారు.

# అతి త్వరలో కొత్త విద్యుత్ పాలసీ

-మొదటిపేజీ తరువాయి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ముందు చెప్పినట్లే 2025మే నాటికి వైటీపీఎస్‌లో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభిస్తామని తెలిపారు.

విద్యుత్తుకు ఇబ్బంది రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వాతావరణం కలుషితం కాకుండా 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో న్యూఎనర్జీ పాలసీని త్వరలోనే తీసుకువస్తామని స్పష్టం చేశారు. న్యూ ఎనర్జీ పాలసీని తీసుకురావడంలో మేధావులు విద్యుత్తు నిష్ణాతులతో చర్చించి వారి అభిప్రా యాలు తీసుకొని శాసనసభలో చర్చించి అందరి అభిప్రాయంతో న్యూ ఎనర్జీ పాలసీ తీసుకువస్తామన్నారు.

4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని గ్రిడ్డుకు అనుసంధానం చేస్తామని అన్నారు. తెలంగాణవ్యాప్తంగా గృహ, వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలకు విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని చెప్పారు. అధికారిక అంచనాల ప్రకారం 2028-29 నాటికి 24,488 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవసరమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు.

2034-38 నాటికి 35,800 మెగావాట్ల విద్యుత్ రాష్ట్రానికి అవసరం ఉంటుందని అన్నారు. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించేందుకు 20000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ పాలసీ కోసం విద్యుత్ రంగంలో అపార అనుభవం ఉన్న నిష్ణాతులను, అనుభవజ్ఞుల సలహాలతో ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. శాసనసభలో చర్చలు జరిపి అందరి సహకారంతో ముందుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. త్వరలో రాష్ట్రంలోకి బహుళ జాతి సంస్థలు పెద్ద ఎత్తున తరలి రాబోతున్నాయని తెలిపారు.వాటికి అనుగుణంగా విద్యుత్ అందించేందుకు ముందస్తు ప్రణాళికతో ముందుకు పోతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పూర్తి చేస్తాం..

"పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ నేతలు సంక్షేమ విద్యార్థుల మెస్



చార్జీలకు ఒక్క రూపాయి పెంచలేదు. బడుగు బలహీన వర్గాల కోసమే తెలంగాణ తెచ్చుకున్నాం. పదేళ్లు కేసీఆర్ ప్రభుత్వం ఎస్ఎల్బీసీ సొరంగంలో ఒక్క కిలోమీటర్ కూడా పనులు చేయలేదు.. 20 నెలల్లో మా ప్రభుత్వంలో ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పూర్తి చేస్తాం. భారత దేశంలో ఎక్కడా లేనివిధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపడుతున్నాం. మన విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీపడేలా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌లో వసతులు కల్పిస్తున్నాం. కేసీఆర్ ప్రభుత్వం గత ఏడాది రెసిడెన్షియల్ పాఠశాలలకు రూ. 70 కోట్లు కేటాయించింది.. కానీ మా ప్రభుత్వం ఒకే ఏడాది రూ.5 వేల కోట్లు కేటాయించి నిరుపేద పిల్లలపై మాకున్న చిత్తశుద్ధిని చాటాం. అద్భుతమైన తెలంగాణను ఆవిష్కరించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రిమండలి రోజుకు 18 గంటల పాటు పనిచేస్తున్నాం. ఈ రాష్ట్ర సంపద ప్రజలకు ఉపయోగపడాలి కానీ పాలకులు పంచుకోవడానికి కాదు" అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

**గడ్డిపల్లిలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్..**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో కలిసి డిప్యూటీ సీఎం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశంలోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేశాం. ఈ స్కూల్ లో 4వ తరగతి నుండి 12వ తరగతి వరకు క్లాసులు జరుగుతాయి. రూ.200 కోట్ల నిధులతో ఈ స్కూల్ నిర్మాణం చేపట్టాం. ఇందుకోసం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి రావడం చాలా సంతోషంగా ఉంది. ఇక్కడ ఉన్నావారు కాంగ్రెస్ సభ్యులు కారు. వీరంతా మా కుటుంబ సభ్యులు. రాష్ట్ర చరిత్రలో ఈసారి 150 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వచ్చింది. సన్న రకాలకు క్వింటాల్‌పై రూ.500 బోనస్ ఇస్తున్నాం-అని చెప్పారు. సంక్రాంతి తర్వాత రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తాం. ఆరోగ్య శ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకూ ప్రజలందరికీ ఉచిత వైద్యం అందిస్తున్నాం. ఇప్పటికే రూ.18వేల కోట్ల పంట ఋణాలు మాఫీ చేశాం. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో లక్ష మెజారిటీ ఇచ్చినందుకు ధన్యవాదాలు అని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ .. ఈ స్కూల్‌లో నాలుగో తరగతి నుండి 12వ తరగతి వరకు 2000మంది విద్యార్థులు చదుకోవచ్చు. అన్ని కులాల విద్యార్థులు ఈ స్కూల్ లో చదుకోవచ్చు. గడ్డిపల్లి కి స్కూల్ మంజూరు కావడం. ఈ స్కూల్ శంకుస్థాపన కోసం రావడం నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ ప్రాంతం చాలా అభివృద్ధి చెందుతుంది అని చెప్పారు.

రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. భారతదేశంలో ఎక్కడ లేని విధంగా ఇక్కడ రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసాం. ఈ స్కూల్‌లో విద్యార్థులకు స్పోర్ట్స్ తోపాటు పలు రకాల కార్యక్రమాలు ఉంటాయి. 25 ఎకరాలలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం చేస్తాం. టీచర్లు కూడా స్కూల్‌లోనే ఉండేలా చర్యలు తీసుకుంటాం. విద్యావైద్యానికి ప్రభుత్వం ఎక్కువ నిధులు కేటాయిస్తుంది. గత ప్రభుత్వం విద్యా వైద్యానికి రూ.70 కోట్లు కేటాయిస్తే తమ ప్రభుత్వం ఒకేసారి రూ.5000 కోట్లు మంజూరు చేసింది. ప్రతి పైసా ప్రజలు కోసం ఖర్చు పెడతాం. ఈ స్కూల్‌లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభం అవుతాయి%-% అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందా లాల్ పవర్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత గత పాలకులది

**రైతు భరోసా విషయంలో పంట భూముల్లో ప్రక్షాళన జరుగుతుంది కాబట్టి కొంత ఆలస్యం జరుగుతుంది**

**పదేళ్లు పాలన చేసి ప్రజాస్వామ్యాన్ని పాతర వేసి 10 నెలల ప్రభుత్వంపై బురదజల్లడం సిగ్గుచేటు**

**రుణమాఫీ కానీ రైతులకు తప్పక మాఫీ జరుగుతుంది**

**ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**నాగర్ కర్నూలు జిల్లా :** ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత గత పాలకులదేనని పదేళు పాలన చేసి ప్రజాస్వామ్యాన్ని పాతర వేసి 10 నెలల ప్రభుత్వంపై బురదజల్లడం సిగ్గుచేటని ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన నాగర్ కర్నూలులో మీడియాతో మాట్లాడుతూ.. రుణమాఫీ కానీ రైతులకు తప్పక మాఫీ జరుగుతుందన్నారు. రూ. 1.20 కోట్లతో ఉమామహేశ్వర ఆలయాన్ని ప్రభుత్వం మరింత అభివృద్ధి చేయనుందని మంత్రి జూపల్లి తెలిపారు.

రైతు భరోసా విషయంలో పంట భూముల్లో ప్రక్షాళన జరుగుతుంది కాబట్టి కొంత ఆలస్యం జరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీల్లో గ్రంథాలయాలను బలోపేతం చేయాల్సిన అవసరం



ఉందన్నారు. బీఆర్ఎస్ నేతలు పొద్దున లేస్తే కాంగ్రెస్ పార్టీని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తే ఈ రోజు తాము ఏ పని చేయాల్సి వచ్చేది కాదని అన్నారు. నాగార్జున సాగర్ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఇందులో భాగంగా సాగర్ బ్యాక్ వాటర్‌లో వాటర్ స్పోర్ట్స్ అందుబాటులోకి తెస్తామని చెప్పారు. అలాగే, నాగార్జున సాగర్, బుద్ధవనంలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో స్టార్ హొటళ్లు నిర్మిస్తామని వెల్లడించారు.

కాగా బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు రేవంత్ రెడ్డి సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీల అమలు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలతోపాటు దేశాన్ని కూడా తప్పుదోవ పట్టిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఉద్యోగ నియామకాల అంశంలో సీఎం తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత సాధించిన ప్రగతిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ట్యాగ్ చేస్తూ సీఎం రేవంత్ శనివారం ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌కు స్పందించిన హరీశ్ రావు... సీఎం పేర్కొన్న అంశాలను తప్పుబడుతూ కౌంటరిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలనే కాక దేశాన్నే తప్పుదోవ పట్టించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్లలో 1,61,000 పోస్టులు భర్తీ చేసిందన్నారు. కానీ ఈ నియామకాలపై సీఎం తప్పుడు ప్రచారం చేయడం దురదృష్టకరమని హరీశ్ వాపోయారు. ఎన్నికల కోడ్ కారణంగా పెండింగ్‌లో ఉన్న నియామక పత్రాలను ఇచ్చి ఆయా నియామకాలు తామే చేసినట్టు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు.

# రైతులను రోడ్డున పడేసిన రేవంత్ సర్కార్

-మొదటిపేజీ తరువాయి

దళారులు కొన్నారని.. రైతులు చెబుతున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు గోసపడుతున్నారని, ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర లేని పరిస్థితి దుస్థితి నెలకొందని.. ఎన్నికలకు ముందు రేవంత్ రైతుల మద్దతు కోరిన విషయాన్ని గుర్తు చేశారు.

ఇప్పుడేఓ రైతులకు మద్దతు ధర ఇవ్వడం లేదని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రతీ గింజ కొనుగోలు చేశామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం నెల రోజులైనా కొనడం లేదని.. పగలంతా కోతుల బెడదతో ఇబ్బందులుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ధర్నాలు చేస్తున్నారని, రైతులను రేవంత్ రోడ్డున పడేశారన్నారు. రైతుల ఓట్లు కావాలని గానీ రైతుల వడ్లు వద్దంటున్నారని.. ఒక్కనాడైనా కొనుగోళ్లపై రేవంత్ సమీక్ష నిర్వహించాడా? అంటూ మండిపడ్డారు. ఎన్నికల సమయంలో రేవంత్ ఊరూరు తిరిగాడని.. ఇప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి చూడాలలని డిమాండ్ చేశారు. వడ్లకు రూ.500 బోనస్ బోగస్ అయ్యిందని.. రైతుబంధు దిక్కలేకుండాపోయిందన్నారు. రేవంత్ ప్రభుత్వం రైతుల ఉసురుపోసుకుంటుందని.. ఎక్కడా మక్కల కొనుగోలు కేంద్రాలు పెట్టలేదని.. పత్తికి కూడా మద్దతు ధర రావడం లేదన్నారు. ఆంధ్రా దళారులు ఇక్కడికి వచ్చి ధాన్యం కొనుక్కువెళ్తున్నారని.. రైతులు తక్కువ ధరకు ధాన్యం అమ్ముకునే పరిస్థితి లేదన్నారు. క్వింటాల్‌కు రూ.500 రైతులు నష్టపోతున్నారన్నారు. సగం మంది రైతులకు రుణమాఫీ జరుగలేదని.. రుణమాఫీకి 31కోతలు పెట్టారని మండిపడ్డారు. కరోనా కష్టకాలంలో కేసీఆర్ రైతుబంధును రైతుల ఖాతాల్లో జమ చేశారని.. కేసీఆర్ 11 సార్లు 72,815 కోట్ల రైతుబంధు ఇచ్చారన్నారు. లక్షా50వేలకోట్లు పెట్టి మూసీ సుందరీకరణ చేస్తారట.. కానీ, రైతులకు మాత్రం సున్నం పెడతాడట అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని.. తడిసిన ధాన్యం



ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. ఐకేపీ సెంటర్లకు కొబ్బరికాయలు కొడితే సరిపోతుందా? అంటూ ప్రశ్నించారు. మంత్రులు ఫొటోలకు ఫోజులిచ్చి పోయారని.. క్షేత్రస్థాయిలో కలెక్టర్లు, ఉన్నతాధికారులు పర్యటించాలన్నారు. రైతుల బతుకు గాల్లో దీపంలో తయారైందన్నారు. సోయాబీన్ రైతులకు ఇప్పటికీ డబ్బులు వేయలేదని.. సిద్దిపేట జిల్లాలో 3.60లక్షల ఎకరాల్లో వరిసాగైందని తెలిపారు. 9లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండాయని పేర్కొన్నారు. అధికారులు మాత్రం 800 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేశారన్నారు. పండిన పంటలో ఒకటో వంతు కూడా ప్రభుత్వం కొనుగోలు చేయలేదని ఆరోపించారు. ఇప్పటికే పావలాశాతం వడ్లు బయటకు వెళ్లిపోయానని.. కాంగ్రెస్ ప్రభుత్వానికి మాటలు ఎక్కువ.. చేతలు తక్కువ అంటూ విమర్శించారు.

రేవంత్ ప్రభుత్వానికి రైతుల మద్దతు కావాలి.. కానీ వారు పండించే వడ్లకు మాత్రం కనీస మద్దతు ధర ఎందుకు ఇవ్వరని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు సూటిగా ప్రశ్నించారు. ఎన్నికల ముందు.. క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తానని ఇదే రైతులకు ఇదే రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. కానీ ఆ హామీ నేటికి అమలు కావడం లేదని చెప్పారు. అయితే ప్రభుత్వం రైతులకు ఇస్తున్న బస్తాలు నాణ్యత లేకపోవడంతో.. క్వింటాకు రూ. 1000 మేర రైతు నష్ట పోతున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు.

అలాగే రైతులకు కనీన గిట్టుబాట ధర కూడా రావడం లేదంటూ రైతులు ఆందోళన చెందుతన్నారని ఈ సందర్భంగా హరీశ్ రావు పేర్కొన్నారు. వడ్ల రైతుల పరిస్థితులపై వెంటనే సమీక్ష నిర్వహించి.. చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నేటికి ఎన్ని క్వింటాళ్ల వడ్లు కొనుగోలు చేశారో... అలాగే నేటి వరకు రైతుల నుంచి మీరు ఎన్ని క్వింటాళ్ల వడ్లు

## కబ్జా చేసిన వారిని వదిలిపెట్టం



**వరంగల్:** వరంగల్‌ను తెలంగాణకు రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దశాబ్దాల కాలంగా సమస్యల్లో ఉన్న మామునూర్ ఎయిర్ పోర్ట్‌కు అవాంతరాలు తొలగిపోయాయని చెప్పారు. ఆదివారం వరంగల్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇస్తే ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి వస్తుందని స్పష్టం చేశారు. భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. మాడ వీధులను త్వరితగతిన పూర్తి చేస్తామని మాటిచ్చారు. భద్రకాళి జలాశయాన్ని తాగునీటి జలాశయంగా మారుస్తామని హామీ ఇచ్చారు. భద్రకాళి చెరువును కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ చెరువుపై సర్వే చేయించి నిర్మాణాలను తొలగిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

## ప్రభుత్వాల తలరాత మార్చేది వారే..

-మొదటిపేజీ తరువాయి

అన్నారు. ప్రభుత్వాలు ఉంటాయి, పోతాయి కానీ ఉద్యోగులు 30 ఏళ్ల వరకు విధుల్లో ఉంటారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపేర్కొన్నారు.

**ప్రభుత్వ అదికారులది కీలక పాత్ర ..**

మంత్రులు, ఎమ్మెల్యేల కంటే ప్రజలు ప్రభుత్వ అధికారులను గుర్తు పెట్టుకుంటారని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వ అదికారులది కీలక పాత్ర అని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వంలో ఉద్యోగులు భాగస్వాములు కావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు సీఎం రేవంత్ రెడ్డి పరిష్కారిస్తారని.. కానీ కాస్త సమయం కావాలని అన్నారు. ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ వాగ్దానాలు అమలు చేయడంలో ప్రభుత్వానికి ఉద్యోగులు అండగా ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ప్రభుత్వ ఉద్యోగులే కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. వేలాదిమంది ప్రభుత్వ ఉద్యోగులు వన సమారాధనలో పాల్గొన్నారని.. వారికి పరమేశ్వరుడు ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రభుత్వ ఉద్యోగులు సహకారం మరువలేనిదని అన్నారు. తన హయాంలో పని చేసిన అధికారులు ఎంతో మంది దేశ స్థాయిలో ఉన్నత స్థితికి చేరారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

**ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేశా: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**భద్రాద్రి కొత్తగూడెం:** ఏ ప్రభుత్వంలో ఉన్నా తాను ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి పాటుపడ్డానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఇవాళ(ఆదివారం) జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... గత 40 ఏళ్లుగా ఇల్లందు నియోజకవర్గంతో తనకు అనుబంధం ఉందని తెలిపారు. ఆదివాసీలు గిరిజనులు ఎక్కువగా ఉన్న భద్రాచలం, పినపాక, ఇల్లందు నియోజక వర్గాల్లో ఎక్కువ సమయం కేటాయించానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎర్ర బస్సు, కరెంట్ బల్బు చూడని గుండాల ఏజెన్సీ ప్రాంతాల్లో రహదారులకు ప్రగతి బాట పట్టించానని తెలిపారు. రేవంత్ రెడ్డి పాలనలో ఇచ్చిన వాగ్దానాలు అన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.18 వేల కోట్లు రుణమాఫీ చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రూ. 2 లక్షల పైన రుణమాఫీ ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తామని మాటిచ్చారు. భద్రాచలం శ్రీ రామచంద్రుడు సాక్షిగా రేవంత్ రెడ్డి ఇచ్చిన రుణమాఫీ వాగ్దానం నెరవేర్చామని అన్నారు. అధిక వర్షాల వల్ల పత్తి దిగుబడులు తగ్గాయని.. గిట్టుబాటు ధర వచ్చేలా సీసీఐ ఆధ్వర్యంలో తమ ప్రభుత్వం కొనుగోళ్లు చేపట్టిందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులకు లాభాలు వస్తాయని అన్నారు. పత్తి సాగుతో నష్టపోకుండా ఆయిల్ పామ్ సాగు ఇల్లందు నియోజక వర్గంలో చేపట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

## కుట్ర గణనగా కులగణన చేయొద్దు..

## కాంగ్రెస్ పార్టీ సర్కస్‌గా సర్కార్ కసరత్తు మారుస్తారా..

**నిలదీసిన స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ ఆంజనేయ గౌడ్**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ సర్వే వెనక సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ ప్రయోజనాలు కనిపిస్తున్నాయేకానీ బీసీలకు ఒరిగే లాభాలేవీ ఉండేలా లేవని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ సందేహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇంటింటి సర్వే అనేక అనుమానాలకు ఆస్కారం కల్పించేలా ఉందని ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్ ద్వారా గానీ, బీసీ కమిషన్ చట్టాన్ని సవరించి గానీ, పూర్తి అధికారాలిచ్చి కమిషన్‌కు న్యాయబద్ధత కల్పించడం ద్వారా శాస్త్రీయ సర్వేకు మార్గం చూపకుండా, ప్రభుత్వమే గందరగోళం సృష్టిస్తున్నదని ఆరోపించారు. కర్ణాటకలో మాదిరిగా బీసీ కమిషన్ కు అధికారాలు కల్పిస్తే, ప్రణాళికా విభాగాన్ని నోడల్ ఏజన్సీగా నియమించుకొని కమిషన్ న్యాయబద్ధమైన, గణించదగిన డేటాను సేకరిస్తుందని ఆంజనేయ గౌడ్ పేర్కొన్నారు. కానీ 199,47,18 జీవోల మధ్య స్పష్టత లేకపోవడంవల్ల సర్కార్ చేపడుతున్న సర్వే దేని కోసమో అర్థం కావడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేను కావాలనే న్యాయపర సమస్యల్లోకి నెట్టేలా నిర్వహిస్తున్నదన్నారు. ఒంటిపూట బడుల తర్వాత, ప్రాథమికోపాధ్యాయులు ఇండ్లలో ఎవరూ ఉండని మధ్యాహ్నం వేళల్లో, ఏ సమాచారం సేకరిస్తారని ప్రశ్నించారు. పైగా ఏ ఒత్తిడి లేకుండా నిష్పక్షపాతంగా, వాస్తవ సమాచార సేకరణ చేయల్సిన సర్వే ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ జోక్యం దేని కోసమని ప్రశ్నించారు. అసలు ఇంటింటి సర్వే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నదా, కాంగ్రెస్ పార్టీ చేపడుతుందా అని ఆంజనేయ గౌడ్ అనుమానం వ్యక్తం చేశారు. సర్కార్ కసరత్తును కాంగ్రెస్ సర్కస్ గా నిర్వహించాలనుకోవడం దారుణమన్నారు. హస్తం పార్టీ నేతల జోక్యం వల్ల గ్రామాల్లో సర్వే ప్రభావితమై, సామాజిక వర్గాల లెక్కలు తలకిందులయ్యే ప్రమాదముందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల గణన కోసం ఈ నెల ఐదో తేదీవివిధ వర్గాలతో సమావేశం కావడానికి రాహుల్ గాంధీ ఎవరని, రాష్ట్ర ప్రభుత్వంలో ఆయనకున్న బాధ్యతలేంటని ప్రశ్నించారు. ఇదే పద్ధతిలో ప్రభుత్వం కులాలు, కుటుంబాల వివరాలు సేకరిస్తే, బీసీలకు తీరని ద్రోహం జరగడం ఖాయమని ఆంజనేయ గౌడ్ తేల్చి చెప్పారు. రేవంత్ రెడ్డి సర్కార్ కులగణను కుట్రగణనగా మార్చేస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కోర్టు తీర్పులను, విపక్షాల సూచనలను గమనంలోకి తీసుకొని సామాజిక, ఆర్థిక, రాజకీయ సర్వే నిర్వహించాలని ఆంజనేయ గౌడ్ డిమాండ్ చేశారు.

## సీఎం ట్రాప్‌లో బీఆర్ఎస్?

**హైదరాబాద్ :** మరో ఏడాదిలో కేసీఆర్ పేరు ఎక్కడా వినపడకుండా చేస్తా. కేటీఆర్‌తోనే కేసీఆర్‌ను బయటకు రాకుండా చేస్తా. తర్వాత కేటీఆర్, హరీష్ పోటీలో కేటీఆర్ కనిపించకుండా పోతాడు. హరీష్ ను ఎలా డీల్ చేయాలో మాకు తెలుసు "... ఈ కామెంట్స్ అన్నీ సీఎం రేవంత్ రెడ్డివి. ఆయన ఎక్కడ అన్నారు అంటే ఆధారాలు ఉండవు. ఎందుకంటే ఆఫ్ ది రికార్డుగా మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఇష్టాగోష్టి మాటలు. మీడియా ప్రతినిధులతో మాట్లాడితే ఆటోమేటిక్ గామీడియాలో వస్తాయి. వచ్చాయి కూడా. ఈ మాటలు విన్న తర్వాత బీఆర్ఎస్ నేతలకు బీపీ రాకుండా ఉంటుందా ?. వచ్చింది కూడా. చాలా మంది వచ్చి ..కేసీఆర్ పేరును లేకుండా ఎవరూ చేయలేరని ప్రకటించారు. రేవంత్ రెడ్డి ఇలాంటి చిట్ చాట్‌లలో చాలా సార్లు సీరియస్ కామెంట్స్ చేశారు. అన్నీ రాజకీయపరమైనవే. వాటిపై బీఆర్ఎస్ నేతలు ఆవేశపడుతూంటారు. వివాదం అయినప్పుడు అసల రేవంత్ ఎక్కడ ఆ మాటలు అన్నారని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తే బీఆర్ఎస్ వద్ద సమాధానం ఉండదు. అందుకే హరీష్ రావు చాలా సార్లు రేవంత్ రెడ్డి చిట్ చాట్‌లలో చేస్తున్న వ్యాఖ్యలపై అసహనం వ్యక్తం చేశారు. తప్పుదోవ పట్టించేందుకు రేవంత్ రెడ్డి ఇలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

# సాయుధ విప్లవం ద్వారా వ్యవస్థ మార్పు

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నేత గిరి

**వాస్తవ నేస్తం,బోనకల్:** అమరవీరుల వార్షికోత్సవాల సందర్భంగా ఆదివారం లక్ష్మీపురం గ్రామంలో జరిగిన అమరవీరుల సంతాప సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా నాయకులు గిరి మాట్లాడుతూ.. 1968 నుండి 2024 వరకు ఎందరో అమరవీరులు సమ సమాజ స్థాపన కోసం పీడత ప్రజల విముక్తి లక్ష్యంగా పోరాడి వేలాది మంది అమరులయ్యారు వారి ఆశయాలను నేటితరం ముందుకు తీసుకొని పోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ దేశంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా దున్నేవాడికి భూమి ప్రాతిపదికన అనేక ఉద్యమాలు నిర్వహించి లక్షలాది ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి విముక్తికి రహదారులు నిర్మించారని అన్నారు. ఉన్నతమైన ఆలోచనలు ఉన్నతమైన చదువులు చదువుకొని తమ కుటుంబాలను బంధాలను బంధుత్వాలను వదులుకొని పేద ప్రజలే సర్వసంగ భావించి తమ నిండు ప్రాణాలను విప్లవోద్యమంలో అర్పించారు, బోనకల్ మండలానికి చెందిన, ధర్మన్న,డాక్టర్ రామనాథం,, జక్క తిరపతయ్య,నరసింహారావు,తదితరులు, ప్రాణాలు కోల్పోయారు, దోపిడి, వర్గ సమాజం అంతమయ్యే వరకు అమరవీరులు ప్రజల హృదయాల్లో నిలిచి ఉంటారని ఆయన అన్నారు 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో నేటికీ పేదలు కడు దరిద్రంలో తమ జీవితాలను కొనసాగిస్తున్నారు నిరుద్యోగం నిరక్షరాస్యత అసమానతలు పేదరికం రోజురోజుకు పెరుగుతుందని పాలకవర్గాలే లెక్కలు చెప్తున్నాయి మరో పక్క దేశంలో సంపన్న వర్గం కూడా పెరుగుతుంది,అందుకే భారతదేశం,రెండు రకాలుగా కనిపిస్తుంది,,సంపన్నుల భారతదేశం,,పేదల భారతదేశం దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కూడా గత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా పరిపూర్తిగా అమలు చేయడం లేదని ప్రతి పాలకవర్గ పార్టీ ఎన్నికల ముందు ప్రజలను మోసం చేయడం గెలిచిన తర్వాత వాటిని విస్మరించడం ప్రజల నిత్యజీవితంలో చూస్తున్నారు




భారత విప్లవోద్యమాన్ని 2026 మార్చి నాటికి అంతం చేస్తాం నిర్మూలిస్తాం తుది ముట్టిస్తాం అంటూ మాట్లాడుతున్నారు ఆర్టికల్ 21, 19,కి వ్యతిరేకంగా జీవించే హక్కు స్వేచ్ఛను హరించే విధంగా రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడు తున్నారు చట్టబద్ధ పాలను పేరుతో చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న పాలకవర్గాలను వారి విధానాలను ఎండగట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పెద్దప్రోలు వెంకటేశ్వర్లు నాగేంద్రమ్మ ఉపేందర్ సీతయ్య శ్రీను గోపి జానకమ్మ రవి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దండారి వేడకలకు ఆదివాసుల జిల్లాలు సిద్ధం

**అదిలాబాద్ :** ఆదివాసీ గ్రామాల్లో డప్పుల చప్పుల్లు... తుడుం మోతలు... పర్ర, వెట్టే, ఘుమ్మేళ, వాయిద్యాల నడుమ పాటలు పాడుతూ చచ్చోయ్ కోలాట నృత్యాలు.. తలపై నెమలి పించాల టోపీ.. భుజానికి జంతువుల చర్మం.. మెడలో అడవుల్లో లభించే వనమూలికల హారాలు.. చేతిలో గంగారాం సోటా.. శరీరానికి విభూది రాసుకుని గుస్సాడి వేషధారణ.. దీపావళి సందర్భంగా 8 రోజులపాటు దండారి వేడుకలు... ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీలు నిర్వహించే దండారి వేడుకలపై ప్రత్యేక కథనం. ఆదివాసుల జిల్లాగా పేరిందిన ఈ ఆదిలాబాద్ జిల్లాలో అడవి బిడ్డల సంస్కృతి, సాంప్రదాయాలు అందరికన్నా భిన్నంగా ఉంటాయి. ప్రతి ఏటా దీపావళి సందర్భంగా గ్రామాల్లో దండారి ఉత్సవాలను వైభవంగా జరుపుకుంటారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో దీపావళికి ముందుగా 8 రోజుల ముందు అన్ని గోండు, కొలాం గూడాల్లో దండారీ వేడుకల సందర్భంగా తమ తమ గ్రామ పటేల్ ఇంటి ఆవరణలో దండారీ వేదిలకను రంగు రంగుల విద్యుత్ కాంతుల మధ్య అందంగా అలంకరణలు చేసి ముస్తాబు చేస్తారు. అకాడి అంటే జూన్ మాసంలో వన దేవతల పూజలు చేసినప్పటి నుండి అకాడి దేవతను కొలుస్తు నాలుగు నెలల పాటు దీపావళి వరకు ఈ పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది.దీపావళికి ముందుగా అందరు మంచిర్యాల జిల్లాలోని గుడిరేవు వద్దనున్న తమ ఆది దైవమైన పద్మల్ పురి కాకోబాబాయి దేవతను దర్శించుకొని గోదావరి స్నానాలు ఆచరించి అక్కడ నుండి సాంప్రదాయ దండారీ వేడుకలను ప్రారంభిస్తారు. అక్కడ నుండి తమ గ్రామాలకు చేరుకొని గ్రామాల్లో తమ ఎత్మసార్ దేవతగా భావించే గుస్సాడి వేషధారణలు వేస్తారు. మొక్కు ఉన్న వాళ్ళు తమ తాతలకాలంగా గుస్సాడి టోపి ఉన్న ప్రతి ఇంటి నుండి ఒకరు ఈ గుస్సాడి వేషధారణ వేస్తారు. నెత్తిపై నెమలిపించాల టోపి, కాళ్ళకు నడుముకు గజ్జలు, మెడలో రుద్రాక్ష మాలలు, ఒళ్ళంతా విభూది, లెదా మసి రాసుకొని భుజానికి ఓ జంతు చర్మం, చేతిలో గంగారాం సోటా (ఓ రోలు కర్ర), అచ్చం శివుడి వలే అవతరాం ఉంటుంది.8 రోజులపాటు ఈ గుస్సాడి వేషధారణ అంటే ఒక కఠోరమైన దీక్ష లాంటిది. గుస్సాడి వేషధారణ వేసిన వారు 8 రోజులపాటు స్నానం చేయరు. అలాగే ఉంటారు. ఇక తమ గ్రామాల్లో నిర్వహించే దండారీ వేడుకల్లో ఉత్సాహంగా నృత్యాలు చేస్తారు. వారికి తోడుగా చిన్నారులు పరపోరిలుగా చచోయ్ కొలాటాలతో నృత్యాలు చేస్తారు. మహిళలు సాంప్రదాయ రెలా పాటల పాడుతూ నృత్యాలు చేస్తారు. ఈ ఉత్సవాలను ప్రారంభించే ముందు మహిళలు రెలా రెలా పాటలతో స్వాగతం పలుకుతారు. అటు పటేల్ ఇంటి వద్ద యజమాని తమ దైవం వద్ద నుండి దీపం వెలిగించి బయటకు తీసుకొని వచ్చి వారికి దండారీకి స్వాగతమని ఆహ్వానించి తమ సాంప్రదాయ ఆకాడి, ఎత్మాసార్ దేవతల సామాగ్రి గుస్సాడి వేషధారణకు సంబంధించిన వస్తువులను అందిస్తారు. అప్పుడు చిన్నారులు ఈ కొలాటాలతో పాటలు పాడుతు స్వీకరిస్తారు.అనంతరం పర్ర వెట్టే గుమ్మెల అనే సాంప్రదాయ వాయిద్యాలను పెద్దలు సమకూర్చి వాయిస్తారు. ఒక పాట అయ్యాక అందులోనుండి గుస్సాడి వేషధారణ వేసే వారు తమ ఆ గుస్సాడి సామాగ్రి తీసుకొని ఎప్పుడు యధావిధిగా ఉండే దుస్తులను తీసి గుస్సాడి వేషధారణ వేస్తారు. చిన్నారుల్లోను పరపోరిలుగా అంటే ఆడమగ లాగా వేషాదరణ వేస్తారు. ఈ వేషధారణ ఎందుకంటే తమ పూర్వికుల నుండి వస్తున్న సాంప్రదాయం ప్రకారం సృష్టి తయారైందని, పద్మల్ పురి కాకోబాయి దేవత అనుగ్రహం వల్ల, ఎత్మసార్ దేవతను మొదలుకొని లోకం పుట్టినట్లు భావిస్తు వేషధారణ వేస్తారు. దీపావళి పండుగ అంటె దేశవ్యాప్తంగా అందరు ఎవరిళ్ళలో వారు లక్ష్మి పూజలు చేసుకొని సంబరాలు జరుపుకుంటుంటే ఆదివాసీలు మాత్రం తమ గ్రామమంతా కలిసి ఒకేచోటా ఉత్సాహంగా దండారీ వేడుకలను జరుకుంటారు ఇది వారి ప్రత్యేకతా.. దండారీ వేడుకల్లో మొదటగా భోగి అనే కార్యక్రమం నిర్వహిస్తారు. అప్పటి నుండి మిగతా అన్ని కార్యక్రమాలు ప్రారంభిస్తారు. దండారీ ప్రాంగణంలో అడుగుపెట్టి పర్ర, వెట్టే, గుమ్మెల అనే వాయిద్యాలు వాయిస్తు పాటలు పాడుతూ



నృత్యాలు చేస్తారు. ఆదివాసీల్లో సోలడెమ్సా అట్రవాజ అనే రకాల వాయిద్యాలు ఉన్నాయి. ఇందులో ఏ సమయంలో ఏ వాయిద్యం వాయిస్తే ఆ రకంగా ఆదివాసీలు నడుస్తారు. దండారీ వాయిద్యం అందరికన్న భిన్నంగా ఉంటుంది. ఒకేసారి అన్ని డప్పులతో ఒక తుడుం మాత్రమే వాయిస్తు 15 నిమిషాల పాటు వాయిస్తారు. ఇది దండారీ ప్రారంభంలొ మరియు ముగింపు సమయంలో ప్రతిరోజు వాయిస్తారు. అనంతరం మిగతా వాయిద్య క్రమాలు వేరు వేరు రకాలుగా డప్పు వాయిద్యాలు వాయిస్తు దండారీ ప్రాంగణంలో అందరు నృత్యాలు చేస్తు సంబరంగా ఈ వేడుకలను ఘనంగా జరుపుకుంటారు. పర్ర వెట్టే వాయిద్యాలతో చచ్చోయ్ అనే కొలాటమాడుతు సందడి చేస్తారు. ఇందులో పులి వేషధారణ, కోడల్, టప్పుల్ వేషధారణలు ఉంటాయి. ఈ నృత్యాలు అందరిని ఆకట్టుకుంటాయి. గుస్సాడిలు నెమలి పించాల టోపిలు ధరించి చేసే నృత్యాలు అందరికన్న వినూత్నంగా ఉంటాయి.గుస్సాడిలను తాదో, లేదా గురు అని కూడా పిలుస్తారు. ఎత్మాసార్ దేవతను ఆదివాసీలు తమ పవిత్ర దైవంగా కొలుస్తారు. కోరిన కోరికలు, మొక్కులు చెల్లిస్తే ఖచ్చితంగా నెరవేరుతాయన్న గట్టి నమ్మకం ఆదివాసీల్లో ఉంది. ఎవరికైనా సంతానం కలగకుంటే ఎత్మాసార్ దేవతకు మొక్కితే ఖచ్చితంగా సంతాన భాగ్యం లభిస్తుందని, తమ పాడి పంటలు బాగుండాలి, కుటుంబం అందరు సుఖ సంతోషాల తో ఉండాలని, ఏటా దండారి ఉత్సవాలను పురస్కరించుకుని ఎత్మసార్ దేవతకు మొక్కులు చెల్లిస్తారని ఆదివాసీలు చెబుతున్నారు.దండారీ అనేది ఆదివాసీలకు చాలా పెద్ద పండుగా ఇది వారి పూర్వకాలం నుండి వస్తున్న ఆచారమని, నేటికి ఆదివాసీలు దీపావళి సందర్భంగా ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. తమ గ్రామాల్లో దండారీ భోగి పూజలు అయిన వెంటనే ఒక గ్రామం వారు మరో గ్రామానికి అతిథిగా వెళతారు. ఇలా అతిథిగా వెళ్ళడం ఆనవాయితీగా వస్తోంది. అతిథులకు సాదర ఆహ్వానంతో పాటు ఒక రోజు ఇరువురు కలిసి ఆడిపాడి నృత్యాలు చేసి సందడి చేస్తారు. అనంతరం ఒకరికొకరు కలుసుకొని బందుత్వం పెంచుకుంటారు. ఇందులో పెళ్ళిళ్ళ కోసం బందుత్వాలు కూడా జతకడతాయి. నచ్చితే పెళ్ళి మాత్రం వేసవి సమయంలో జరుపుతారు. ఇలా ఒక ఊరు నుండి మరోక ఊరికి వచ్చిన అతిథులు వచ్చే యెడాది వారి వద్దకు అతిథులుగా వస్తుంటారు. ఇలా బందుత్వాలను బలపరిచే ఒక రకమైన వినూత్న ఆచారం ఆదివాసీల్లో ఉందనీ సమాక గ్రామానికీ చెందిన యశ్వంత్ రావ్ మహారాజ్ అన్నారు. తమ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ పవిత్రలకు అంచె దిశగా నేటికీ ఈ వేడుకలను ఎంతో వైభవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఉట్నూర్ మండలంలోని సాలెగూడా గ్రామంలో కోలాం ఆదివాసులు భిన్నమైన శైలిలో దండారి వేడుకలు జరుపుకున్నారు అందరూ చేతిలో కర్రలతో డప్పులు వాయిస్తుంటే... కోలాం ఆదివాసులు తమ సాంప్రదాయ రీతిలో సోలాడేంస, అట్రా వాజలో భాగంగా చేతులతో వాయిద్యాలు వహిస్తే... పిల్లల గ్రోవి ఊదుతూ పాటలు పాడుతూ సాంప్రదాయ వేడుకలో చిన్నారులు నృత్యాలు చేశారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు దండారి వేడుకల్లో పాల్గొని ఎత్మాసార్ దేవతలకు పూజలు నిర్వహించారు. అనంతరం వారితో కలిసి నృత్యాలు చేశారు. అలాగే ఉట్నూర్ మండలంలోని మత్తడిగూడా గ్రామంలో ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు వారి గ్రామస్తులు దండారిగా వెల్లి వేడుకలను జరుపుకున్నారు. సాంప్రదాయ వేషధారణలో దోతీ కట్టుకొని ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు, కుటుంబ సభ్యులతో గ్రామస్తులతో కలిసి దండారి వేడుకల్లో పాల్గొన్నారు. గుస్సాడీ తాదో పర పోరీలతో కలిసి కోలాటం ఆడుతూ చచ్చోయ్ నృత్యాలు చేస్తు అందరినీ ఆకట్టుకున్నారు. సాంప్రదాయ వేడుకలను ఘనంగా జరుపుకోవడం ఆనావాయితీగా వస్తోందని తమ సంస్కృతి ఆచారాలను కాపాడుతూ నేటికీ ఆదివాసి గ్రామాల్లో దండారి వేడుకలను జరుపుకోవడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం దండారి వేడుకలకు 10,000 ఇవ్వగా తమ ప్రభుత్వం హయాంలో ఒక్కో దండారికి రూ.15000 ఇవ్వడం జరిగిందన్నారు. ఇంద్రవెల్లి మండలంలోని సమాకా గ్రామంలో రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి, పార్లమెంటరీ ఇంచార్జి ఆత్రం సుగుణక్క దండారీ వేడుకల్లో పాల్గొని నృత్యాలు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. మహిళలతో కలిసి ఆత్రం సుగుణక్క రేలారేలా పాటల మధ్య సాంప్రదాయ నృత్యాలు చేశారు. ముందుగా గ్రామస్తులు వారికి డప్పు వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. సాంప్రదాయ రీతిలో ఒకరినొకరు కలుసుకొని అలింగనం చేసుకున్నారు. ఈ సంధర్భంగా తమ ఆరాధ్య దైవమైన ఏత్మాసార్ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంస్కృతి సాంప్రదాయాలను కాపాడేదిశగా ఆదివాసులంతా ముందుకు నడవాలని, భావితరాలకు అందించే దిశగా ప్రతి ఒక్కరూ ఈ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆదివాసుల అభివృద్ధి కోసం పాటుపడతామన్నారు. ఆదివాసిల చరిత్రపై కొడప జైవంత్ రావ్ అనే కోలాం ఆదివాసి రీసెర్చ్ ప్రారంభించారు. సందర్భంగా తనకు తెలిసిన పూర్వకాలపు చరిత్రను తనదైన శైలిలో వివరించారు. పూర్వకాలంలో తమ ఆది దైవం అనుగ్రహం వల్ల ఎత్మాసార్ ను పంపడం జరిగిందని, దానివల్లనే దీపావళి సందర్భంగా చారిత్రాత్మకమైనటువంటి దండారి వేడుకలను "సోలా డెంసా అట్రా వాజ" వాయిద్యాల రీతిలోనూ ఒక్కో సగ,గా మొత్తం నాలుగు సగ,లు ఈ ప్రాంతంలో ఉన్నాయని, గొండు, కోలాం అనేది వేరు కాదని, ఇద్దరు ఒకటే అని, గొండులు రాజులుగా.. కోలాములు పూజారులుగా ఉండేవారని నేటికీ అలాగే ఆ క్రమంలోనే ఇలా నడుస్తూ ఈ వేడుకలను జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఒక్కో సగవారికి ఒక రకమైన వాయిద్యాలు.. ఇలా విభిన్నమైన శైలిలో వాయిస్తూ దండారి వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఇలా ఆదివాసులు తమ ఆచార సాంప్రదాయాలను భావితరాలకు అందించే దిశగా పూర్వకాలం నుండి వస్తున్న ఆచార వ్యవహారాలను నేటికీ పాటిస్తూ తమ సంస్కృతికి జీవం పోస్తున్నారు.

## ఉత్సాహంతంగా మధిర సిపిఎం పార్టీ పట్టణ మహాసభ

**పట్టణ కార్యదర్శిగా పడకంటి మురళి**



**వాస్తవ నేస్తం,మధిర:** మధిర పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ మధిర పట్టణ 8వ మహాసభ మడిపల్లి గ్రామంలో ఆదివారం ఉత్సాహవంతంగా జరిగింది. ఈ మహాసభకు జెండా ఆవిష్కరణ రామిశెట్టి రోశయ్య ఎగరవేశారు. ఈ మహా సభకు అధ్యక్ష వర్గంగా పడకంటి మురళి, పుచ్చకాయ కిషోర్, షేక్ ఫాతిమా బేగం వహించారు. ఈ మహాసభ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా, ప్రజలపై పన్నుల బారాలను మోపి విధంగా వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేదని, ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు వెంటనే అమలు పరచాలని, లేనియెడలప్రజల తరఫున పోరాటాల నిర్వహిస్తామని మహాసభ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం సిపిఎం పార్టీ ఎనిమిదవ పట్టణ మహాసభలో 9 మందితో పట్టణ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, శీలం నరసింహారావు, పట్టణ కమిటీ సభ్యులు పుచ్చకాయల కిషోర్, పాపినేని రామనర్సయ్య, పట్టణ కమిటీ సభ్యులు, మడిపల్లి శాఖ కార్యదర్శి అప్పల శ్రీనివాసరావు, జక్కుల నాగేశ్వరావు, వెంకట రామమ్మ, కాశి న,నెమలెయ్య, సిరి వేరు కృష్ణ,భోగ్యం వెంకటేశ్వరావు,మడిపల్లి శాఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రియల్ పుష్ప...

## ఆయిల్ ట్యాంకర్‌లో మత్తు పదార్థాలు

**అదిలాబాద్ :** మీకు పుష్ప సినిమా గుర్తుండే ఉంటుంది. ఆ సినిమాలో ట్యాంకర్ల మాటున ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తుంటారు. సరిగ్గా అలాంటి ప్లాన్‌తోనే కొందరు గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడ్డారు. అనుమానంతో పోలీసులు చెక్ చేయగా.. అసలు విషయం వెలుగు చూసింది. దీన్ని చూసిన పోలీసులు షాకయ్యారు. ఈ ఘటన కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. అయితే, పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా గంజాయి, మాదక ద్రవ్యాల రవాణా మాత్రం ఆగడం లేదు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వాంకిడి చెక్ పోస్ట్ వద్ద పోలీసులు తనిఖీలు చేస్తుండగా ఓ ట్యాంకర్ వచ్చి ఆగింది. అనుమానం వచ్చిన పోలీసులు ట్యాంకర్‌ను పక్కన ఉంచి తనిఖీలు చేపట్టగా అందులో గంజాయి లభించింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అంతరాష్ట్ర సరిహద్దు అయిన వాంకిడి వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. వాంకిడి చెక్ పోస్ట్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆసిఫాబాద్ వైపు నుంచి మహారాష్ట్రకు వెళ్తున్న ట్యాంకర్ అనుమానాస్పదంగా కనిపించింది. దీంతో పోలీసులు తనిఖీ చేయగా.. భారీగా గంజాయి లభ్యమైంది. ట్యాంకర్ మధ్య భాగంలో ప్రత్యేకంగా తయారు చేసిన అరల్లో గంజాయిని గుర్తించారు. డ్రైవర్ బల్వీర్‌సింగ్ మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వాడిగా గుర్తించారు. మహారాష్ట్రకు చెందిన అరబింద్ అనే వ్యక్తి డ్రైవర్‌ను గంజాయి సరఫరా కోసం రాజమండ్రికి పంపాడని, గంజాయిని అక్కడ లోడ్ చేసుకుని తిరిగి వస్తున్న క్రమంలో వాంకిడిలో దొరికిపోయినట్లు పోలీసులు తెలిపారు.ఇందులో మొత్తం 145 గంజాయి ప్యాకెట్స్, ఒక్కొక్కటి సుమారు 2 కేజీల చొప్పున, మొత్తం 290 కిలోల బరువు ఉందని, దీని విలువ సుమారుగా రూ.72.50 లక్షలు ఉంటుందన్నారు. ట్యాంకర్‌తో పాటు నిందితుని వద్ద నుంచి ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ట్యాంకర్ డ్రైవర్‌ను అరెస్ట్ చేశామని.. గంజాయి సరఫరాలో ముఖ్య నిందితుడు అయిన అరబింద్‌ను పట్టుకునేందుకు ప్రత్యేక బృందంను మధ్యప్రదేశ్‌కు పంపినట్లు ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు తెలిపారు.

## దీపావళికి పేలని పొలిటికల్ బాంబులు

**హైదరాబాద్ :** తెలంగాణలో దీపావళికి ముందే పొలిటికల్ బాంబులు పేలతాయి. తొమ్మిది నుంచి పది మంది కీలక నేతలు అరెస్టులు ఉంటాయి. వారు చేసిన తప్పులకు సంబంధించిన పక్కా ఆధారాలు సేకరించాం అని సియోల్‌లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పండుగ ముగిసింది... కానీ బాంబులు పేలలేదు. పొలిటికల్ బాంబులు పేలతాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వారం క్రితం సంచలన వ్యాఖ్యలు చేశారు. దీపావళి టాపాసుకన్నా ముందే.. ఈ బాబులు పేలతాయని పేర్కొన్నారు. సియోల్ పర్యటన ముగిసిన తర్వాత ఇండియా బయల్దేరే ముందు ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. పర్యటన ముగిసింది. మంత్రుల బృందం ఇండియాకు వచ్చింది. దీపావళి పండుగ కూడా ముగిసింది. కానీ, తెలంగాణ అంతా గురు, శుక్రవారాల్లో దీపావళి బాంబులే బాగా పేలాయి. జన్వాడ ఫామ్‌హౌస్ విషయంలో ఓ పొలిటికల్ బాంబు పేలినట్లు అనిపించినా.. అది కూడా తుస్సుమంది. దీంతో ఇప్పుడు రేవంత్ సర్కార్‌పై, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై సోషల్ మీడియాలో సెటైర్లు పేలుతున్నాయి. మంత్రి పొంగులేటి తెలంగాణ ప్రజలను ఫూల్స్ చేశారని అంటున్నారు. ఇక పొలిటికల్ బాంబులు ఎలా పేల్చాలో గులాబీ బాస్ కేసీఆర్ దగ్గర సీఎం రేవంత్‌రెడ్డి ట్రైనింగ్ తీసుకోవాలని సూచిస్తున్నారుమాటల మాంత్రికుడు కేసీఆర్. ఇది ఎవరూ కాదనలేని నిజం. అంతటి మాటల మాంత్రికుడికే గత ఎన్నికల్లో చెక్ పెట్టిన ధీరుడు రేవంత్‌రెడ్డి. బీఆర్‌ఎస్‌ను చిత్తుచేసి గత నవంబర్‌లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారు. అంతేకాదు.. పార్టీని గెలిపించిన యోధుడిగా సీఎం పీఠం దక్కించుకున్నారు. ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం అంత ఈజీ కాదు. కానీ అది రేవంత్‌రెడ్డికే సాధ్యమైంది. ఇక ఈ విజయం కేసీఆర్‌ను బాగా కుంగదీసింది. అందుకే సీఎం రేవంత్‌రెడ్డి ఎదుట తల ఎత్తుకుని నిలబడలేని పరిస్థితి. అందుకే అసెంబ్లీకి కూడా రాలేకపోతున్నారు. అయితే ఇంతటి ధీరుడు అయిన రేవంత్‌రెడ్డి మాత్రం పాలనలో ప్రత్యర్థులను కట్టడి చేయలేకపోతున్నారు. కేసీఆర్‌ను మరిపించేలా పాలన చేయలేకపోతున్నారు. మరో నెల రోజుల్లో సీఎం పదవికి ఏడాది పూర్తి కావొస్తుంది. కానీ రేవంత్ తన మార్కు పాలన చూపించారా.. రాజకీయ పరిణతి ప్రదర్శించారా? కేసీఆర్‌లా చాజకీయ చతురత ప్రదర్శించారా.. అనే ప్రశ్నలకు రేవంత్‌కు కేవలం పాస్ మార్కులు మాత్రమే వస్తున్నాయి. హామీల అమలు పక్కన పెడితే.. రాజకీయ ప్రతిభ, చతురత అన్నది నాయకుడుకి చాలా అవసరం. ఇది రేవంత్‌రెడ్డిలో లోపించిందనే చెప్పాలితెలంగాణ ఏర్పడిన తర్వాత టీఆర్‌ఎస్ 67 సీట్లతో అధికారంలోకి వచ్చింది. అంటే భారీ మెజారిటీ ఏం కాదు. కానీ కేసీఆర్ తన రాజకీయ చతురత ఉపయోగించి కాంగ్రెస్, టీడీపీ, వైసీపీ ఎమ్మెల్యేలను టీఈఆర్‌ఎస్‌లో చేర్చుకున్నారు. మజ్లిస్‌ను తనకు అనుకూలంగా మార్చుకున్నారు. 2018 ఎన్నికల నాటికి పార్టీని తిరుగులేని శక్తిగా మార్చారు. కానీ రేవంత్ ఏడాది పాలన చూస్తే అలాంటి చతురత ఏమీ కనిపించడం లేదు. కేసీఆర్ పొలిటికల్ గేమ్‌కు అందరూ ఫిదా అయ్యారు. కానీ, రేవంత్ గేమ్ పేలవంగా ఉంది. దీంతో కాంగ్రెస్‌లో చేరిన పది మంది ఎమ్మెల్యేలు కూడా ఇపుపడు ఎందుకు చేరామా అని బాధపడుతున్నారు.ఇక రేవంత్ విషయానికి వస్తే చేతలకాన్నా.. మాటలే ఎక్కువ. ఆయన ప్రభుత్వంలో కీలక మంత్రులు సైతం అదే పరిస్థితి. విపక్ష బీఆర్‌ఎస్‌ను ఖాళీ చేయిస్తామన్న మాట కాకున్నా.. ప్రతిపక్ష హోదా అన్నా లేకుండా చేయలేకపోయారు. మాటలు మాత్రం బీఆర్‌ఎస్ ఖాళీ అవుతుందని పెద్దపెద్ద మాటలు చెప్పారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా గెలవలేదు. కనీసం ఆపరేషన్ ఆకర్ష్ ద్వారా దానం నాగేందర్, అరికెపూడి గాంధీ మినహా మరెవరినీ పార్టీలో చేర్చుకోలేకపోయారు. దీంతోఆయన ఆపరేషన్ ఆకర్ష్ ఓ ఫ్లాప్ షోగా మారింది. బీఆర్‌ఎస్‌ను ఖాళీ చేస్తామన్నది బిల్డప్పే అన్న అభిప్రాయం ప్రజల్లో నెలకొంది.రేవంత్‌రెడ్డి లాగానే ఆయన మంత్రుల మాటలు కూడా పేరు గొప్ప ఊరు దిప్ప అన్నట్లుగా ఉన్నాయి. తాజాగా పొంగులేటి చేసిన పొలిటికల్ బాంబుల మాటలన్నీ తుస్సుమన్నాయి. బాంబుల విషయం పక్కన పెడితే.. కనీసం సీమ టపాకాయలా కూడా పేలలేదు. దీంతో కేవలం రేవంత్‌లాగానే సంచలనాలకే మాటలు పరిమితం అవుతున్నాయన్న అభిప్రాయం

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com